శంకరాచార్య

పద్య ప్రబంధం

రాష్ట్రకవి

డా॥ ఓగేటి అచ్యుతరామశాస్త్రి

రిజి: 250/75

ప్రచురణ:

జాతీయ సాహిత్య పరిషత్

భాగ్యనగర్-శాఖ, ఆంధ్రప్రదేశ్.

శంకరాచార్య
-పద్యప్రబంధం
రాష్ట్రకవి
డా॥ ఓగేటి అచ్యుతరామశాస్త్రి
ప్రథమ ముద్రణ: విక్రమ సం॥ వ్యాసపౌర్ణమి
2000 జులై,
ప్రతులు: 1000

జాతీయ సాహిత్య పరిషత్
భాగ్యనగర్ శాఖ ప్రచురణ సంఖ్య : 57
3-4-705/4 నారాయణగూడ,
హైదరాబాదు-29.

ప్రతులకు:
సాహిత్య నికేతన్
5-4-852,బర్కత్‌పుర,
హైదరాబాదు.

ముద్రణ:
ఓం సాయిగ్రాఫిక్స్
నారాయణగూడ,
హైదరాబాదు.

మూల్యం : రూ॥ 20/-

శంకరాచార్య
పద్యప్రబంధం

1. ప్రథమాశ్వాసము 9

- విలక్షణ విజయ విభూతి

2. ద్వితీయాశ్వాసము 13

-మహావతార విశేషాంశములు

3. తృతీయాశ్వాసము 17

-విశిష్టజీవిత యాత్రాఘట్టములు

4. చతుర్థాశ్వాసము 21

-జాతీయ సమైక్య భావనా ప్రాదిపదికల నిర్మాణము

5. పంచమాశ్వాసము 25

-అద్వైతవేదాంత దీపాంకురములు

6. షష్ఠాశ్వాసము 35

-సాధనాచతుష్టయ సమాహారము

7. సప్తమాశ్వాసము 39

-జగద్గురువుల తేజోంశ సంభవులు-జగన్నీరాజనము

8. అష్టమాశ్వాసము 43

-సౌందర్య కంఠస్వరాది మహాగుణములు.

కృతజ్ఞతలు

'శంకారాచార్య' పద్య ప్రబంధంలోని ఈ పద్యాలు కృష్ణాపత్రికలో వరుసగా అచ్చయినాయి. అలా వచ్చిన ఈ పద్యాలను ఆశ్వాసాలుగా విభజించి గ్రంథంగా ప్రచురించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రకవి డా॥ ఓగేటి అచ్యుతరామశాస్త్రిగారు 2000 జూన్ 19వ తేదీనాడు ఇచ్చారు. ప్రింట్స్ చూసుకొని ముందుమాట వ్రాసివ్వాలనుకొన్నారు.

కాని పరమేశ్వరుడు వారిని 2000జులై 1వ తేదీన తన దగ్గరికి పిలిపించుకొన్నాడు. ఈ గ్రంథాన్ని చూడకముందే వారుకన్నుమూశారు. అయినా ఈ గ్రంథం వెలుగు చూడాలని వారి సోదరులు శ్రీ ఓగేటి పరీక్షిత్‌శర్మగారు మేనల్లుడు శ్రీ పార్థసారథిగారు ఆశించారు. వారికి కృతజ్ఞతలు.

గ్రంథానికయ్యే ఖర్చులో కొంతభాగం తామిచ్చితమ వదాన్యతను ప్రకటించిన సిద్ధిపేట సిటిజన్స్ క్లబ్ సభ్యులకు:

సిద్ధిపేట జా.సా.ప. సభ్యులకు-కృతజ్ఞతలు.

'జాగృతి'-సహకారం ఉండనే ఉంది. సంపాదకులు శ్రీ వడ్లమూడి రామమోహనరావుగారు వ్యాసమహర్షి పద్యకావ్యం, శంకరాచార్య పద్య ప్రబంధం రెండూ వారి సంస్మరణసభలోనే వెల్వరించాలని సంకల్పించారు. వారికి ధన్యవాదాలు.

శ్రీ శాస్త్రిగారి షష్టిపూర్తి ఉత్సవాన్ని నిర్వహించి, ఎందరో వారి గ్రంథాలు అనుశీలించే అవకాశం కల్పించిన కృష్ణాపత్రిక సంపాదకులు శ్రీ పిరాట్ల వెంకటేశ్వర్లు గారికి కృతజ్ఞతలు.

సహకరించిన అన్ని సాహిత్య సంస్థల సభ్యులకూ, పరివార క్షేత్రాల బంధువులందరికీ ధన్యవాదాలు.

భాగ్యనగర్
11-7-2000

కార్యదర్శి
జాతీయ సాహిత్య పరిషత్
భాగ్యనగర్‌శాఖ.

భావస్పర్శ

రాష్ట్రకవి డా॥ ఓగేటి అచ్యుతరామశాస్త్రి కలం-గళం బలం యావద్భారతానికి తెలుసు. ఇంటి నుండి ఇంద్రప్రస్థం వరకు ఆయన మహోపన్యాసాలు సాగినై.

భాగ్యనగర పాతబస్తీలో కొన్నియేళ్లు వరుసగా వారి శివభారతోపన్యాసాలు, వివేకానందునిపై ఉపన్యాసాలు ఎందరో విన్నారు. అవి మూడురోజులు, వారం రోజులు వరుసగా నిర్వహించేవారు.

వివేకానందునిపై ఓ వారం రోజులు వారు చేసిన ఉపన్యాసాలు, అధ్యక్షులుగా ఆ వారం రోజులూ విన్న శ్రీ గజ్జెల మల్లారెడ్డి కదలిపోయి నా పంథానే మార్చివేసిన మహోపన్యాసకులు మీరని కౌగిలించుకొన్నారు. కేవల భౌతికవాదులైన ఎందరో జాతీయతవైపు, ఆధ్యాత్మికతవైపు మళ్లినారనడానికి శ్రీ మల్లారెడ్డిగారే ఉదాహరణం. ఆ తర్వాత శ్రీరెడ్డిగారు బుద్ధిస్టు ఫిలాసఫీ వైపు మొగ్గడానికి నాంది ఇక్కడే పడింది.

సంస్కార భారతి రథయాత్రలో వారు 120 రోజులు వరుసగా ప్రసంగాలు చేశారు. ఆంధ్ర ఒరిస్సా ప్రాంతాలకు సంస్కారభారతి అధ్యక్షులైన వారు ఎందరికో స్ఫూర్తినిచ్చారు.

నిన్న మొన్న పాకిస్థాన్ చేసిన కార్గిల్ కవ్వింపునకు వారు కదలి హెచ్చరిస్తూ కవితలు వ్రాశారు. ప్రధానమంత్రి వాజ్‌పేయ్ కవితలెన్నో తెనుగు చేసి వేదిక మీద చదివారు; ఆంధ్రా వాజ్‌పేయ్‌గా ఎందరిచేతనో పిలువబడ్డారు.

కార్గిల్ కదన విజయం పేరిట జాతీయ సాహిత్య పరిషత్ ప్రదర్శించిన సాహితీరూపకాల్లో వాజ్‌పేయ్‌గా నటించారు. సంస్కారభారతి నిర్వహించిన కార్గిల్ విజయం నాటకంలో కూడా వారు వాజ్‌పేయ్‌గా జీవించారు. వేణీ సంహార సంస్కృత నాటకంలో ఎప్పుడో అశ్వత్థామగా నటించిన శాస్త్రిగారు, కన్యాశుల్కాన్ని సంస్కృతీకరించి రేడియో కెక్కించిన ప్రయోక్తగా కీర్తి గడించారు. తెలుగుజానపద కథల్ని ఇంగ్లీషులోకి అనువదించి పలువురి ప్రశంసలందుకొన్నారు.

హైదరాబాదు నగర భాషా సాహిత్య వికాసచరిత్ర గ్రంథానికి సామగ్రి సేకరించేప్పుడు లభించిన ఆధారాలతో మహారాజా కిషన్ ప్రసాద్ జీవిత చరిత్రను హిందీలో వ్రాశారు. ఎత్తైన అరణ్య పర్యశేషంపై పరిశోధన చేయడానికి ఎందరో వెనకాడుతున్న సందర్భంలో, చేయడానికి పూనుకొని మధ్యలో వదలివేసినాం అని కొందరు తమ అనుభవాలు చెప్పి, భయపెడుతున్న తరుణంలో నేను

మృత్యువును జయించి ఈ పరిశోధనా విజయాన్ని సాధిస్తానని ఛాలెంజ్ చేసి, మూడు పర్యాయాలు తీవ్ర అనారోగ్యానికి గురైనా పరిశోధన పూర్తి చేసిన అపరభగీరథులు వారు.

వారు పద్యం చదివే తీరు అనుసరించాలని తెలుగు యువ పండితులు సాధన చేశారు. వారిలా ఉపన్యసించాలని వారివి వందల ఉపన్యాసాలు విన్న వారున్నారు. వారితో కలిసి ప్రయాణం చేసి అనేక అనుభవాలు పొందిన వారూ ఉన్నారు: అందరికీ వారి ఆశీస్సులూ-సలహాలు లభించేవి.

వారు భారత జాతీయ సాహిత్య సాంస్కృతిక పరంపరకు నిఖార్సయిన వారసులు. అందుకే 'వ్యాసమహర్షి''ని పద్యంలో ప్రస్తుతించారు. ఆదిశంకరులను పద్యప్రబంధంలో వర్ణించారు.

ఈ శంకరాచార్య పద్యాలను వారు ప్రబంధమన్నారు. ఇది ప్రాచీన ప్రబంధం కాదు; ఆధునిక ప్రబంధం. సంస్కృత సంప్రదాయాన్ని అనుసరించి ఎనిమిది ఆశ్వాసాలకు ఎనిమిది విధాలైన వృత్తాలను (పద్యాలను) ఎన్నుకొని రచించారు. ప్రతి ఆశ్వాసంలో 25 పద్యాలున్నాయి.

మొదటి ఆశ్వాసం విలక్షణ విజయ విభూతిలోనివి ఉత్పలమాలావృత్తాలు. శంకరుల జననం, బాల్యం, ఆకాలంలో శంకరుల ఆవశ్యకత ఈ అంశాలన్నీ ఇందులో ఉన్నాయి.

వ్యాసుడు కృష్ణుడున్ కపిలవస్తు పురాధిప నందనుండునున్
భాసుర భంగినొక్కటయి పావన శంకర రూపమెత్తగా
భాసురుడా జగద్గురువు పుట్టెను, దాను వివేకుడై మతిన్
వాసికినెక్కె విశ్వమున వక్తక యోగిగ నంచునెంచెదన్.

ఒక అఖండ భావధార-ఎవరెవరు ఎప్పుడెప్పుడు కొనసాగిస్తూ వచ్చారో పై పద్యంలో గుర్తించవచ్చు. వ్యాసుడు, కృష్ణుడు, బుద్ధుడు, శంకరుడు, వివేకానందుడు.... ఇదీ వరస. ఈ వరసలో శ్రీ ఓగేటి వారిని చేర్చవచ్చు.

వారి కథాకథనం ద్వారా, ఉపన్యాసాల ద్వారా, గేయాల ద్వారా, పద్యాల ద్వారా ప్రచలితమైన భావాలన్నీ పై వారివే. అదే అఖండాత్మలో వారూ ఒకరు. వారిని తెలిసినవారు, వారితో సాన్నిహిత్యంగా మెలగినవారు ఈ విషయం గుర్తిస్తారు. 'మాస్'లో విన్న వారైతే వారి వాక్ప్రవాహంలో తేలిపోయి వారిని సమున్నత స్థానంలో నిలుపుకొంటారు. ఈశ్వర ప్రేరిత మహావక్త అని పిలువబడ్డ వివేకానందుణ్ణి ఆయనలో చూస్తారు.

రెండవ ఆశ్వాసంలో మహావతార విశేషాంశాలున్నాయి. పద్యాలన్నీ చంపకమాలా వృత్తాలు. శంకరుని పరిణామదశ, వికాసదశ ఈ అధ్యాయంలో కనిపిస్తుంది.

మూడవ ఆశ్వాసంలో శంకరుని విశిష్ట జీవిత యాత్రా ఘట్టాలున్నాయి. కాలడీ నుండి బయలుదేరి యావద్భారతం ఆయన పర్యటన చేశారు. ఒక్కసారి కాదు మూడు పర్యాయాలు. ఈ అంశాలన్నీ మత్తేభవిక్రీడిత వృత్తాల్లో ఉన్నాయి.

నాల్గవ ఆశ్వాసంలో జాతీయ సమైక్య భావనా ప్రాదిపదికల నిర్మాణమున్నది. ఈ అంశాలు శార్దూల వృత్తాల్లో ఉన్నాయి. ఐదవ ఆశ్వాసంలోని 25 సీస పద్యాల్లో అద్వైత వేదాంత దీపాంకురాలున్నాయి. అద్వైత సారాన్ని పిండి వడపోసి ఈ పద్యాల్లో శాస్త్రిగారు నింపారు. షష్ఠాశ్వాసంలో సాధన చతుష్టయ సమాహారమున్నది. అన్నీ అందాలకందాలు.

సప్తమాశ్వాసం నిండా మధ్యాక్కరలే. విశ్వనాథ మధ్యాక్కరల తర్వాత ఒకేచోట 25 పద్యాలు మళ్లీ ఇలా కనిపించడం పద్యప్రియులకు సంతోషాన్ని కలిగించే అంశం. అష్టమాశ్వాసంలో సౌందర్య కంఠస్వరాది మహాగుణాలున్నాయి. ఇవన్నీ మధురాక్కర పద్యాలు. తెలుగులో మొదటిసారిగా ఒకేచోట ఈ 25 మధురాక్కరలు. పద్య వికాసగతి పరిశీలకులీ విషయం ఆలోచించాలి.

"పరమశివుని పెన్జడలోన పాయ నుండి పడుగంగ
పరమ సన్యాసి నోటను ప్రవహించు జ్ఞానగంగ"

మధురాక్కరలో ఎంత పరమసుందర దృశ్యం. ఆ జ్ఞానగంగనే నిరంతరం ప్రవహింపజేసిన రాష్ట్రకవి డా॥ ఓగేటి అచ్యుత రామశాస్త్రిగారు ధన్యులు. జీవితంలోని ప్రతిక్షణాన్ని సమాజానికే ఉపయోగించిన మాన్యులు.

ఇంకేమందాం! వారులేరు! వారి అక్షరాలున్నాయి. అఖండ భారతీయాత్మలో అవి కలసి మనల్ని స్పృశిస్తున్నాయి. మరి ఈస్పర్శ చాలు; మనమున్నంత కాలం ఆయన గుర్తుంటారు.

డా॥ కసిరెడ్డి
కార్యదర్శి
జాతీయ సాహిత్య పరిషత్
ఆం.ప్ర.

భాగ్యనగర్,
2000 జులై 11

రామతీర్థ కవితకు శ్రీ ఓగేటి అనువాదం

అఖండ భారతమే నేను
భారత వర్షమే నా శరీరము
కన్యాకుమారి అగ్రమే నా పాదభూమి
హిమాలయమే నా శిరము
గంగాసింధు బ్రహ్మ పుత్రానదులు
- నా శిరము నుండియే ప్రవహించుచున్నవి.
కోరమండలు మలబారులు నా పాద ద్వయము
ప్రాక్పశ్చిమములే నా రెండు చేతులు
ఈ నా రెండు చేతులను చాచి
-విశ్వమానవ కోటిని కౌగిలించుకొందును
దీనికై అనంతాకాశము నిరీక్షించుచున్నది.

నేను నడచినచో-
భారతమే నడచినట్లుండును
నేను ఊపిరి పీల్చినచో
భారతమే ఊపిరి పీల్చును
నేను మాటలాడినచో
భారతమే మాటలాడి నట్లుండును
నేనే భారతము
భారతమే నేను
నేనే శంకరుడను
నేనే సర్వేశ్వరుడను

(1960లో అనువాదం)

1

శంకరాచార్య

(పద్యప్రబంధం)

విలక్షణ విజయవిభూతి

కేరళసీమలో నొదిగి కీర్తికి నెక్కిన మించుపల్లె తా
గౌరవమొప్ప బిల్వబడు కాలడినాగను కాలనాడిగన్
కారణజన్ముడై ప్రజకు జ్ఞానమొసంగిన శంకరార్యుకున్
ధారుణి జన్మభూమియయి ధన్యతజెందిన ధామమద్దియౌ - 1

దానిని జూడబోయితిని తన్నుకు వచ్చినవేడ్క పెంపునన్
ఓనమురోజులవ్వియట నూరిని యందరు నొక్కటౌచు నే
న్యూనతలేక సల్పుదురు యోనము మిక్కిలిపూన్కి తోడుతన్
దానినిచూచి తీరవలె దప్పక నంచును నే వచించెదన్ - 2

ఆకడ శంకరార్యు మఠమందున మాత్రమేకాదు. కాదహో!
ఏకడనైనగాని యట నిండ్లల నిచ్చలు సంస్కృతంబులే
సోకును కర్ణరంధ్రముల సూవె! యనంగను పుల్కరింత్రు పో
శ్రీకర సంస్కృత ప్రియులు శ్రీకర సంస్కృతి సేవకుల్లిలన్ - 3

కొబ్బరిచెట్లతోడ మఱి కొత్తయనంటుల గుంపుతోడనున్
ఇబ్బడిముబ్బడై యుబుకు నేరుల నీళుల తేమతోడుతన్
అబ్బురపర్చునట్టి మఱి యందముచిందు నిసర్గతా గుణం
బబ్బిన గొప్పపల్లెయది యంచు వచించిన దృప్తితీరునే! - 4

చెట్టులచేమలంబయిని చీలికసందుల నుండి వాలుచున్
పట్టునుబోలు మెత్తనగు పచ్చిక గర్కిల మీదనున్ మరిన్
చెట్టులనీడలందుగల చెల్మల నీళుల మీదనున్ వళుల్
చుట్టిన సూర్యరశ్మికిదె జోహరు సేసెద భక్తి పెంపునన్ - 5

డానికి నానుకొంచు దరిదాపున పారుసు నొక్కయేరు, పూ
ర్ణానది దానిపేరదియు నాదములూదుచు సాగుచుండగా
వానిని యానియానుచును తన్మయభావమునన్ మునుంగుచున్
తానముచేసి చేసియు గృతార్థత జెందితి జన్మమందిటన్ - 6

కాలడి తూర్పుకొండపయి గన్పడు బంగరు వెల్గుజూచి యా
బాలకలారుణ ప్రభల భంగుల నారసి దాని దౌనభో
గోళ మహాభియానమును గూర్చి తలంచుచు దానియందు నే
బాల యతీశ్వరుందలచి భక్తుడనౌచు నమస్కరించితిన్ - 7

అర్భకుడొక్కరుండచట నద్భుతరీతిని సన్యసించు సం
దర్భము నొక్కమారు మరి తల్చి 'మనంబున' సన్నుతించి యా
నిర్భర బ్రహ్మతేజమును నేలకు వచ్చిన బాలసూర్య సం
దర్భముగా భ్రమించి తగ దస్మయమంది నమస్కరించితిన్ - 8

ఇచ్చట శంకరుండనెడు నిద్ధపుతేజుడు భూమి పై బడెన్
ఇచ్చట శైశవంబుడిపె నిచ్చట నక్షర మభ్యసించె దా
నిచ్చట బ్రహ్మవిద్యలను నీడెను నిచ్చట సన్యసించెనన్
ముచ్చటలూదుచుండ విని మోదము పొంగగ గద్గదించితిన్ - 9

భారత మేథకున్ మఱియు భారత సంస్కృతి ధర్మచింతనున్
భారత భూ సమగ్రతకు భారత సంతతి సంఘశక్తికిన్
భారత రాష్ట్ర భక్తికిని భారత మౌలిక తత్వ చింతకున్
వారసుడౌచు దా మనల వారసులన్ భళి! చేసిపోవడే! - 10

వ్యాసుడు కృష్ణుడున్ కపిలవస్తు పురాధిప నందనుండునున్
భాసురభంగి నొక్కటయి పావన శంకర రూపమెత్తగా
భూసురుడా జగద్గురువు పుట్టెను దాను వివేకుడై మఱిన్
వాసికినెక్కె విశ్వమున వక్తగ యోగిగ నంచునెంచెదన్ - 11

తానుగ శంకరుండగుచు ధారుణి బుద్ధుడు విష్ణువంచునున్
తానుగ వానియొక్క నవతార మమత్త్వము నుగ్గడించుచున్
మానిత బుద్ధదేవుడిని మాత్రమిటన్ మిగులంగ జేయుచున్
మానుగ బౌద్ధధర్మమును మాయము చేసిన ధూర్తు గొల్చెదన్ - 12

జారిన బౌద్ధధర్మమును చారుతరంబుగ సంస్కరించుచున్
ధారుణి వేదధర్మమును తర్కసహంబుగ నుద్ధరించుచున్
నేరిమి హైందవంబునకు నిశ్చితమార్గము సంతరించుచున్
ఆరిన తత్త్వవేదియగు నాదిమ శంకరు నంజలించెదన్ - 13

హిందు సమాజమందు నతిహీన పరిస్థితులావహింపగా
అందలి మంచి చెడ్డలను నన్నితెఱంగుల దిద్దితీర్చి తా
నందరి మన్ననల్ వడసి యద్భుతరీతి జగద్గురుండు నా
నందలమెక్కనే మహుడు నట్టిడు శంకరు నాశ్రయించెదన్ - 14

బుద్ధుడు రాకముందుగనె పుట్టెను పుట్టెడు బుద్ధులిచ్చుటన్
బద్ధవిరోధ మేర్పడుచు వచ్చెను వైదిక కర్మకాండపై
శ్రద్ధనశించె యజ్ఞముల శ్రాద్ధపు కర్మల వంటివాటిపై
పద్ధతులొక్కటొక్కటిగ పాటిని తప్పుచునుండె నిత్తఱిన్ - 15

బుద్ధుని రూపసంపదయు బుద్ధుని భూతదయారసంబునున్
సిద్ధినిపొందె శంకరుల శ్రీకరదేహ మనంబులందునన్
ఇద్ధగుణంబులవ్వి తన యీడిత శేముషి నాశ్రయింప దా
బుద్ధమొనర్చె నీజగతి బూర్వపు వైదికమార్గ గామిగాన్ - 16

గౌతమబుద్ధుబోధలకు కాలము కర్మము కల్సి వచ్చుటన్
జాతియు ధర్మసంస్కృతులు చచ్చినవోయన మూర్ఛబోవ న
ద్వైత రసాభిషేచనల దాహము తీఱిచి తెప్పరించి యీ
జాతిని బ్రోచినట్టిఘను శంకరదేశికు నర్చసేసెదన్ - 17

సంస్కృతభాష గాదనుచు సారవిహీనము పాళి భాషతో
సంస్కృతి మూలకందముల జక్కగ దా బెకలింపబూనిగా
సంస్కృత భాషలో దిరిగి సాధనముల్ సమకూర్చుకొంచునీ
సంస్కృతినెల్ల నిల్పుగురు శంకరసూరిని సంస్మరించెదన్ - 18

గౌతముడాది శంకరుల కాలమునాటికి వేయియేండ్లు ఆ
యాతతకాల ఖండమున నాకృతిదాల్చె సమస్యలెన్నొ తా
నేతముద్రొక్కె నన్నిటిని నిట్టె విరోధము తోడుగాక భా
వాతిమనంబు తోడుత శివంకరు శంకరు నాదరించెదన్ - 19

భ్రాంతికి కారణంబయిన బౌద్ధమతస్థుల శూన్యవాదమున్
శాంతికి మూలకంబయిన శాంకర సమ్మితమై వెలుంగు వే
దాంతమునందిమిడ్చి యిక దానితొ నేమియటంచు పల్కి సి
ద్ధాంతము సేసినట్టి ఘను ధన్యుని శంకరు దోయిలించెదన్ - 20

వైదికబౌద్ధ ధర్మములు వాసిగ నీవిధినైక్యమందగా
వాదవివాదముల్ సమసి వాస్తవిక స్థితి రూపుగైకొనెన్
పాదులుకట్టెబో మఱల భాసురజాతియ జీవనంబు స
మ్మోదము వెల్లిగా విరిసె మొత్తము హైందవ సంఘమందునన్ - 21

భూతలమందుగల్గు మతబోధన తత్పరవేత్తలందరున్
భాతిగ హైందవంబునకు ప్రాణపదంబగు తత్త్వమైన న
ద్వైత మతంబుగూర్చి భళి! తప్పక నధ్యయనం బొనర్తురో!
లాతిని గూర్చి పిమ్మటనె! లావు జగద్గురు నంజలించెదన్ - 22

ఎన్ని శతాబ్దులాదిగనొ యిచ్చటనుండె విభిన్నధోరణుల్
అన్నియు మాతృవర్షమును నర్చనసేసె నఖండ భావనన్
కొన్ని సమన్వయంబులవి కూర్చగవచ్చిన పట్టులేర్పడన్
సున్నితమైన రీతినవి సుష్టుగ దీర్చినవారి గొల్చెదన్ - 23

బౌద్ధమతంబదేర్పడెను వ్యక్తిగ నొక్కని పేరుతో స్వయం
సిద్ధము హైందవంబిదియ సింధువు అద్దితరంగమోయనన్
ఉద్ధతినెంతపొంగినను నొద్దికయౌను తరంగమట్లు తా
బౌద్ధమడంగె హిందవిని బాధ్యుడుదానికి శంకరుండనన్ - 24

ఆతడు బౌద్ధనాశకుడు ఆతడు హైందవరక్షకుండునున్
ఆతడు చద్మ బౌద్ధుడనునాదిగ నాడుట కద్దు యీ భువిన్
అతడు వాస్తవమ్మఱయ హైందవ బౌద్ధుల మధ్య మంచిగన్
జాతి సమన్వయించుచు సజావుగ నిల్పిన వాడనన్ వలెన్ - 25

ప్రథమాశ్వాసము

2

మహావతార విశేషాంశములు

శివగురు నామకుండొకడు శ్రీకర నంబుదిరీయ విప్రుడున్
శివపద పూజకుండు మఱి శీలవతీమణి యార్యమాంబకున్
ధవుడు మహానుభావుడు బుధాగ్రణి సాధువు, ధర్మశీలియున్
అవిరళహోత యట్టిడు కలండటు కాలడి ధామమందునన్ - 1

మిథునము పుత్ర హీనతకు మిక్కిలి వందురి శర్వుగూరిచిన్
ప్రథిత పథంబునందున తపం బొనరించి యుమాపతీ కృపన్
అధిగత దివ్య తేజుడగు నా త్మజుగాంచుచు ధన్యులైరహో!
కథిత మహాప్రసంగమిది కావ్యములందిటు చోటు చేకొనన్ - 2

అదియ విశాఖ మాసము మహాశుభ శుక్లపుపంచమీ దినం
బదియగు శర్వ దైవతభమైన శుభార్ద్ర తదీయమౌ శుభ
ప్రదమ భిజిత్సుముహూర్తమున బాలకుడుద్భవమందె నందరున్
ఎదపులకింప శంకరుడెయీతడటంచును నెల్గులెత్తగన్ - 3

శిశు దశదాటి దాటకయె,శ్రీగురుడాత్మజు వడ్గు జేయగన్
పశుపతి యాజ్ఞ వేడుకొని పాటు పడంగను జొచ్చెనంతలో
నశుభము దాపురించెనట నాతడు నాకము జేర' బోయె, నా
శిశువును నార్యమాంబయును సీమ నెఱుంగని దుఃఖముల్ బడెన్ - 4

గడచెను నొక్కయేడటుల కాలము వెంటను దుఃఖమింకె నా
బుడుతడు పంచవర్షడయిపోయెను తల్లియు వడ్గుఁజేసెనా
కొడుకయె బండితుండు భళి! కోవిదుడయ్యెన్ వేద విద్యలన్
కడు ఘనుడెయ్యె వాదముల గాలడివాసులు ధన్యులైరనన్ - 5

మధుకర వృత్తిచే నతఁడు మానుగఁ గాలము వెళ్ళబుచ్చుచున్
అధిక దరిద్ర బ్రాహ్మణి గృహంబునకుంజని భిక్ష వేడగన్
అధిగత శోకయామెయొకనామలకంబును వేయనాతడున్
మధురిపు పత్నివేడుకొని మంచిగ బంగరు ఁగుర్వ్జేయడే! - 6

ఇటువలె విద్యలన్ చదివి యింటికి వచ్చిన బిడ్డ తోడుతన్
జటిల సమస్య నొక్కటిని ఁజల్లగ తల్లియు లేవనెత్తెడున్
చటుకున బెండ్లి జేసికొని చక్కగ వంశము నుద్ధరింపగాన్
వటువును గోరె నాతడును పట్టిన పట్టుగ ఁ ద్రోసిరాజనెన్ - 7

మరియును సన్యసింతునను మాటను పల్కెను నామె కాదనెన్
సరితరి ఁజూచి, పూర్ణకును సాగెను తల్లితో తానమాడు నా
తరినెలుగెత్తి నక్రమిది తల్లిరో! పట్టెను చావు తప్పగన్
అరమదిమాని సన్యసిల నాజ్ఞను నిమ్మనె నామె యిచ్చెడున్ - 8

జననిని వేడుకొంచుఁదను చక్కగ నర్మద యొడ్డుకేగుచున్
ఘన తపమాచరించు ననఘాత్ముని గోవిద పాదు ఁ జేరుచున్
తనివిగ సేవఁ జేయుచును ధన్యతఁజెందగ సన్యసించి తా
ననువుగ బ్రహ్మదీక్షఁగొని యాతని యానతి ఁగాశి ఁజేరెడిన్ - 9

అచటను శంకరుండు తనయద్భుత వాగమృతంబు చిందగన్
రుచిగ నుపన్యసించుచును రోదసి యెల్ల ప్రతిధ్వనింప గాన్
వచన పటుత్వ సంపదల వాద వివాదము లాచరించుచున్
అచిరమె విశ్వనాథుఁగృప నంచితుడయ్యె జనంబులందునన్ - 10

అపుడె సనందనుండనెడు నాదృత బ్రాహ్మణ బాల పండితుం
డుపగత ధర్మతేజుఁడట నూడిపడెన్ గురుపాద సన్నిధిన్
కృపతొ గురుండు నాతనిని రివ్వున నెత్తికవుంగలించి తా
నుపదకుఁదీసె శిష్యునిగ నొప్పెనునాతడె పద్మపాదుఁడై - 11

అతడట గంగలో మునిగి యల్లన వచ్చెడు దారి నడ్డమై
జతపడె పుల్కసుండొకడు చప్పునఁదొల్గుమటన్న యార్యుతోఁ
జతురతఁ బల్కెనాతడిటు: "జర్గుట యెవ్వరు? దేహదేహులన్"
అతనిని మెచ్చిశంకరుఁడు నచ్చెరువంది నమస్కరించెఁబో। - 12

తదుపరి శంకరుండు తన తద్దయు లక్ష్యముఁ బూర్తి చేయగన్
బదరికి నేగె శిష్య పరివారము తోడ ముదంబు మీరగన్
అదనున గుర్వులన్ మఱియు వ్యాస మునీంద్రుల సంస్మరించుచున్
పదపడి వ్రాయగాఁదొడగె భాష్యము మిక్కిలి తీవరింపుతోన్ - 13

ఉపనిషదుత్తమంబులకు నూర్జిత వ్యాసవచశ్చయంబుకున్
అపి, భగవాను గీతకును నాతడు భాష్యము వ్రాసెనచ్చటన్
అపుడె ప్రకాండ పండితుల నందఱఁజర్చల నోడఁ గొట్టగన్
సపది జగద్గురుండనెడు సార్థక నామకుఁడయ్యెనంతటన్ 14

అతడు సనంద నాఖ్యుడగు నాదిమ శిష్యుడు, పద్మపాదుఁడై
సతతము వెంటరా గురుఁడు సక్కగఁ బాశుపతాదికంబు లౌ
మతముల ఖండనల్ సలిపి మంచిగ దిగ్విజయంబు సేయుచున్
స్తుతమతి యౌచుఁ గాశికను జొచ్చెను మిక్కిలి శక్తిమంతుడై! - 15

తటికిని తానమాడఁ జనఁ దల్లికి నోపికలేపోవగన్
అటుతటి కేరళేశ్వరుడు నాయమ కోసము పూర్ణనుండియున్
ఝటితిగ నొక్కపాయనటు చక్కగ శంకరునింటి దాకనున్
పటుగతిఁ దవ్వఁ జేసి తన భక్తిని నిండుగ విన్నవించెడున్ - 16

నరపతి కావ్య కోవిదుఁడు నాటకముల్ దగమూడు వ్రాసియున్
నెరసులు దిద్ది తీర్చుటకు నెయ్యము మీఱగ శంకరార్యుకున్
కరముల నుంచి వేడుకొన కావ్య కళావిదుడా మహాత్ముడున్
తరచి పఠించి మెచ్చుకొని ధన్యునిఁ జేయెడె? కేరళేశ్వరున్ - 17

పదపడి కొన్ని నాళ్ళకును బార్థివ చంద్రుని జూడఁ బోయి తా
కదిపెను నాటకత్రయ వికాస యశస్సులఁ గూర్చి యాతడున్
వదనము విన్నవోవ నవి వహ్నికి దత్తములయ్యె నావుడున్
ముదమున నప్పగించెనని మొత్తము శంకరుడద్భుతంబుగన్ - 18

ఉరుముల మెర్పులన్ దవిలి యుద్ధృతమైఁ జను వర్షధాటికిన్
నరతతి నల్గడల్ చెదఱ నర్మద పొంగుచు నాట్యమాడగన్
వరయతి నర్మదాష్టకముఁ బాడగఁ దగ్గెను వానవర్దలున్
సరిగఁ గమండలాంబువుగ సర్వమిముడ్చబడెన్ భళీ! యనన్. - 19

మమతలుఁ జిల్కరించుచును మాత ఘనంబుగఁబంపుడబ్బుతో
యతిపతి బద్రియందు నొకయాలయమున్ వెలయింపఁజేయఁగన్
సతతము దేశమందుగల సర్వజనంబులు వచ్చిపోవగన్
అనితర ధర్మ కేంద్రమయి హైందవజాతికి ఁ బూజ్యమయ్యెడున్ - 20

జననికి బాగలేదనగ జాగది సేయక బద్రి నుండి, తా
చనియెను కాలినడ్కలను సక్కగఁ గాలడినాగ పల్లెకున్
తనివిగ సేవఁ జేయుచును తల్లి గతింప యతీంద్రుడయ్యుఁదా
తనయుని ధర్మమున్నెఱిగి తప్పక నెత్తికిఁ గొట్టిఁ బెట్టెడే! - 21

అట నమరేశ్వరంబుననను నార్యుడు గోవిదపాదుడక్కటా!
ఘటికలు లెక్కపెట్టుచును కాలుని పిల్పుఁ బ్రతీక్ష సేసెడున్
చటుకునఁ జేర రమ్మనెడు జాబదియంది యతీంద్రుడాపళన్
ఝటితి బ్రయాణమున్ సలిపి చక్కగ గుర్వును చేరికొల్చెడున్ - 22

దినమణి యస్తమించె మఱి దీటగు దేశికు డస్త మించె నా
దినమణి యాత్మ తేజమది తిన్నగ చేరెను నగ్నియందు నా
ఘన గురు దివ్యతేజ మనఘాత్ముని శంకరుఁ జేరెనంతటన్
మన యతి సంప్రదాయ గురుమార్గ నిదేశికుడయ్యె నిచ్చటన్ - 23

ప్రణుత మునీంద్ర వ్యాస భగవానుని నందనుడా శుకర్షి యా
ఘన మునిశిష్యుడై మనిన కారణజన్ముడుగౌడపాదు డా
గుణనిధి ఛాత్రుడై చనిన గోవిదపాదుఁడు వాని శిష్యుడౌ
మనగురు శంకరుండుహహ! మానుగ నొప్పెఁబరంపరాగతిన్ - 24

యతిపతి శంకరుండు తన యత్నము చేతను జాతికంతకున్
ఋతమును నింపినట్టి విధమెన్నగ నేర్తురె? యెవ్వరేనియున్
యతిపతి ముక్కు మూసుకొని యాత్మ సుఖంబునకై తపించుటన్
మతమది కాదు; కాదు; మఱి మానవ జాతిని నుద్ధరించుటే! - 25

ద్వితీయాశ్వాసము

3

విశిష్టజీవిత-యాత్రాఘట్టములు

ఘనుడా శంకర దేశికోత్తముడు చెంగావుల్ సిరుల్ జిమ్ముచున్
ఇన బింబారుణ కాంతి పుంజములతో నేకాత్మతన్ జెందగన్
ఒనరన్ దండముఁ జేత బూనుచును తానొంటిన్ సదా తిర్గుచున్
జనతా మానస భూములందు ననహో! చాటించె నద్వైతమున్ - 1

వరణాసీ నదులే పురిన్ గదలు నా వారాణసిన్ వీడుచున్
పరగన్నైగెఁ బ్రయాగకున్నెచట ముప్పాయల్ బలే కూడెడున్
భరమొప్పన్నట కుంభమేళయును నా సర్వంబు నేర్పర్చుచున్
వరలన్ జేసెడు జాతి జీవనమునన్ భావాత్మకైక్యంబుగన్ - 2

అచట న్నక్షయ మట్టినీడ నొకరుం డత్యంత కుష్ఠార్తుడై
ఆచిరంబే తన ప్రాణమున్ విడువగా నారాటమున్ జెందగాన్
ఉచితంబౌనుపచారముల్ సలిపి యాయుష్యంబు నారోగ్యమున్
పచరించెన్ మఱి శిష్యుగాఁ గొనియె నా ప్రాణిన్ ఉదంకుండనెన్ - 3

అటనాచార్య ప్రభాకరుండనెడు వాడత్యంత మేధావి, తా
నటు వాచాలుఁడు కర్మకాండ పయినన్ పట్టున్న కర్మిష్ఠి యా
ఘటికుండైన కుమారిలాఖ్య భటుకున్ గారాబు శిష్యుండు వాన్
ఝుటితిన్ గోల్చెను శంకరుండనగ రిచ్చల్ వోవగా నేటికిన్ - 4

అలపృథ్వీ ధరనాము డాతనికి నేకైకాత్మ పుత్రుండు, తా
నిలపై మందుని మాడ్కిఁ గన్పడును గాకెంతేనియున్ జ్ఞాని, యా
కలితాత్మున్ దన శిష్యుఁగాఁ గొనుచు సంజ్ఞావాచకం బివ్వగన్
లలి మస్తామలకాఖ్యుడయ్యేనిక నేలా నింగికీర్తింపగన్ - 5

ధర మీమాంసక చక్రవర్తియు మహోదాత్తుండు వేదంబులన్
పరిరక్షింపగఁ బూనినట్టిడు మహాపాండిత్య సంశోభితుం
డరయన్ బౌద్ధ విరోధి యెంచఁ దనకున్నత్యంత పూజ్యుండు నా
గురుతుల్యుండు కుమారిలాఖ్యుఁ గనగన్ కొండంత కోర్కెన్ జనెన్ - 6

కుహనా పద్ధతి బౌద్ధమున్ గఱచి తాఘోరం బొనర్చెన్ మరిన్
మహితాత్ముండగు బౌద్ధ గుర్వువధకున్ మార్గాంతరానన్ తనే
బహుధా కారణమయ్యె నావగపుతోఁబ్రాణానిలంబూడ్వగా
నిహితాత్ముండు కుమారిలుండు తుషవహ్నిన్ జేరెఁబో నచ్చటన్ - 7

కుములం జొచ్చు కుమారిలుం గనుచుఁ దాఁ గుందెన్నహో, శంకరుం
డమితంబంచునుఁ జెప్పనేమిటికి? నా యాయార్ద్ర సంభాషణల్
మమతా భావ మహానుభావములు సామాన్యంబులే తెల్పఁగన్
అమరుండై చను భట్టునుండి తనుగా నందెన్ మహాస్ఫూర్తినిన్ - 8

పిదపన్ మండనమిశ్రుడన్ బరగు నా పేరున్న మీమాంసకున్
కదియంగా జనె శంకరుండు మిథిలాఖ్యన్ పట్టణంబున్నటన్
ముదమొప్పన్ పదిమందితోఁ గలిసి ముప్పూటల్ మహాచర్చలన్
పదరన్ జేసెడు నింటినిన్ దరిసి తా ప్రశ్నించె సంకేతమున్ - 9

స్వతహానో పరతంబు గానొ నిగమ ప్రామాణ్యముల్లీ భువిన్
సతమున్ కర్మఫలంబునే యిడునొ దోషంబున్ మరీ యిచ్చునో?
తతమీ లోకము నిత్యమో మఱియనిత్యంబో? విచారింపగన్
ఇతిగా చిల్కలు పల్కుచోటదియ పో! నిద్ధాత్ము గేహంబనన్ - 10

సరిగా మండనమిశ్రు నింటను బ్రవేశంబంది, తాచర్చకై
బరిలో దించెను వానినిన్ నిజముగా బాగా విచారింపఁగన్
ఇరుపక్షంబుల లక్ష్యమొక్కటె తగన్ ఈ దారులే భిన్నముల్
తిరిగెన్ మిశ్రుడు శాంకరంబునకు నంతేవాసి సన్యాసిగన్. - 11

పతిలో సామగు పత్ని కావునను నే వాదంబుల న్నోడినన్
పతియున్నోడును బూర్తిగా ననుచు నా పత్నీలలామంబు, భా
రతి తాముందుకు వచ్చి శంకరుతొ నారంభించె వాదంబులన్
అతివన్ గెల్వగ నాఱునెల్లడిగె నాహా! యాతడున్నేర్పుగన్ - 12

పరకాయంపుఁ బ్రవేశమున్ జరిపి తాభ్రాంతిన్ సుఖంబానియున్
పరమాత్మున్ గృప నాత్మదేహమును సంపాదించియున్ చర్చకై
బరిలో దించియు కామశాస్త్ర విషయ ప్రస్తావనన్ భారతిన్
మరలన్ గెల్చి సురేశ్వరుండనగ నామంబిచ్చె నా మిశ్రుకున్ - 13

అవలన్ భారతియోగ వహ్నిఁబడి తానాహూతియై భర్తలో
నవలీలన్ లయమందె, నామెకును శ్రీ యార్యుండు శృంగేరిలో
సవిధిన్ సుందర మందిరం బునిచి శిష్యాగ్రున్ సురేశున్ దగన్
అవినాభావత పీఠమం దునిచె నాహా యేమి సాహార్ద్రముల్! - 14

గురువానందగిరిచ్చు సేవలను తాఁగొంచున్ ముదం బొప్పఁగాన్
కరుణన్నిచ్చెను సర్వ విద్యలను నాజ్ఞానార్తుండునున్ భక్తితో
గురువున్ స్తోత్రమొనర్చెఁ దోటకములన్ గుర్తింపు తోడన్ననన్
సరిగా నాతనిఁ దోటకుండనెడు నాసంబుద్ధితోఁ బిల్వఁగన్ - 15

మునియౌ జైమిని చెప్పినట్టిదగు నా పూరంపు మీమాంసకున్
ఘనమౌవేదము కర్మకాండయును ముఖ్యంబౌచుఁ దామొప్పెడున్
ఘనమౌ యుత్తర శబ్దపూర్వమగు ముఖ్యంబైన మీ మాంసకున్
కనగన్నొపనిషత్తులున్ మరియు తాజ్ఞానంబునున్ ముఖ్యముల్ - 16

అలవేదంబులఁ గర్మకాండముల తామంగీకరింపన్ సదా
ఇలపై నొల్లని నాస్తికంబులగు నా యెల్లన్ మహాశక్తులన్
తలదించంగను సేయగాఁ దలచి యేతామెత్తెనన్నట్లుగన్
భళిరా! శంకరదేశికుండు తనదౌ పాత్రన్ చలాయించెడున్ - 17

తనరన్ శంకర దేశికుండు తన ప్రస్థాన త్రయంబున్ భళీ!
ఒనరన్ భూమికగా నమర్చుకొని యూరూరన్ ప్రయాణించుచున్
ఘన వేదాంతపు దుందుభుల్ దిశల మ్రోగన్ జేయుచున్,జాతిలో
ననువౌ జాగృతిఁ గొల్పగాఁ జెరిగెబో నద్వైత సిద్ధాంతమున్ - 18

అటులున్ ఉత్తరదేశ యాత్ర ముగిసె న్నత్యంత గంభీరతన్
అటుపై దక్షిణ దేశయాత్ర కొఱకై యా కంచిలోఁ గాలిడెన్
అటఁ గామాక్షి సమక్షమందునను శ్రీచక్రంబు వేయించి, తా
పటిమన్ సేవలొనర్చి వేంకటపతిన్ ప్రార్థింపగా నేగెడున్ - 19

అచటన్ తిర్మల వేంకటేశునకు నాహా యే మి కైంకర్యముల్!
ఝటితిన్ భక్తజనంబులన్, ధనములన్ చాలంగ నాకట్టఁ గన్
అట "హేమాక్షర బైరవంబనెడు" నా యంత్రంబు వేయించుచున్
ఇట లోకంబున పెద్దసామికిని తానెంతో యశంబిచ్చెఁ బో! - 20

శత సంఖ్యాధిక సంతతితో శ్రీ శైలంబునున్ జేరుచున్
శతధా దేవుని దేవినిన్ గొలుచుచున్ సంతృప్త చిత్తుండునై
స్తుతికావ్యంబుల సంతరించియును సంస్తుత్యుండునై యొప్పుచున్
అతులంబైన మహానుభావమున నాహా! ధర్మమున్ బ్రోవడే! - 21

కదలెన్నంత యతీంద్రుడా హరిహరాఖ్యంబైన తీర్థంబుకున్
పొదిగెన్ ద్వ్యర్థిగ పాఠమున్ జమిలివేల్పుంగూర్చి సొంపారగన్
తదుదాత్తుండగు వ్యాసుడిచ్చినది యాతత్త్వంబు లోకంబునన్
ఎదిగెన్ చక్కగ గుళ్ళు గోపురములున్ ఏర్పాటులయ్యెన్ భువిన్ - 22

ధర మూకాంబయుఁ జూడఁగా హరిహరాత్మంబైన యాతత్త్వమే!
కరుణన్ అయ్యది దేవియౌకతన 'శ్రీగౌరీ' పరాతత్త్వమౌ
దరిసెన్ శంకర సంయమీంద్రుడటకున్ దర్శింప నా దేవినిన్
వరుసన్‌స్తోత్రము సేసెపో! తన మహాభాగ్యంబు పండెన్ననన్ - 23

మరియున్ ద్వారక యింకనున్ అటులఁ గామాఖ్యంబు నా క్షేత్రమున్
అరయన్ కాశ్మీర దేశమందుగల నాయా పుణ్య తీర్థంబులన్
వరలన్ ఉత్తర భూములందుగల నాబద్రీ మొదల్ క్షేత్రముల్
చరియించెన్ మరి తల్లినేలపయి నాశ్చర్యంబు సంధిల్లగన్! - 24

ఇటులన్ కాలడియోగి పుంగవుడు తానెంతేనియున్ పూన్కితో
ఘటికుండై తన దేవ దుర్లభ మహాగాంభీర్య తేజోయుతుల్
నిటలాక్షాప్తగణంబుఁ బోలుచును నన్నింటన్ మహాజ్ఞానులున్
పటు ధీరుల్లగు శిష్య పుంగవులతో భద్రాత్ముడై యొప్పెడున్! - 25

తృతీయాశ్వాసము

4

జాతీయ సమైక్య భావనా ప్రాదిపదికల నిర్మాణము

దేశంబే తనుగా తనేమతియు నీదేశంబుగా నొప్పుచున్
దేశంబంతయుఁ గాంతి పుంజమటులన్ దేదీప్యదీపంబుగన్
లేశంబేని విరామ మన్నదదియున్ లేకుండగాఁ దిర్గెఁ బో
ఈశుంబోలిన శంకరుండనగనే యేలాగు నాశ్చర్యమౌ! - 1

చేతంబూనెను ధర్మదండమును యోచింపంగగా నద్దితా
ఖ్యాతింబొందెను రాజదండమ్మటులన్ కాదేని తానేవిధిన్
జాతిన్ రాజుగ శాసితంబొనరిచెన్ చక్కంగ నాశ్చర్యమౌ
రీతిన్ జాతికిఁ గూర్చినట్టి గురువున్ శ్రీశంకరుం గొల్వరే! - 2

నాల్గుం దిక్కుల నాల్గువేదముల విన్నాణంబు వాసింపగాన్
నాల్గుం బీఠములవ్వి నాటుచును నానాతత్వమందేకతన్
కల్గంజేయుచు జాతి జీవితమునన్ జ్ఞానంబునున్ నింపుచున్
వల్గుంగూర్చిన శంకరార్యునకు వహ్వా!సాటి యెవ్వారిలన్! - 3

కంచిన్ క్రాలెడు కామకోటి మఠమున్ కట్టించె మున్ముందుగన్
అంచున్ గొందఱు పల్కుచుండ్రు వినగన్ ఆచూకిఁ దీయించగన్
మించున్ వేడ్కను భక్తకోటులెవరో మేలంచు నిర్మించిరొ
నంచున్ దల్చెద నాల్గు పీఠములకు న్నన్యంబుగా నెంచెదన్ - 4

తుంగాతీర పవిత్ర భూతలమునన్ దొల్తన్ వినిర్మించెనా
శృంగేరిన్ యజువున్ ప్రధాన శ్రుతిగా జృంభింపఁగాఁ జేయుచున్
తుంగుండైన సురేశ్వరార్యుని కడుందూగంగలాడోయనన్
భంగిన్ పీఠముపైన నిల్పనతడున్ భద్రాత్ముడై యొప్పడే! - 5

ప్రాచీసాగర తీరమందుగల యా ప్రాచీన పూరీపురిన్
ప్రాచార్యుండు మఠంబునిల్పి యచటన్ ప్రాబల్యు ఋగ్వేదమున్
ఆచారార్థము యేర్పరించిపతిగా హస్తామలుంజేయ వ్యా
కోచంబంది సమృద్ధమయ్యెనదియే గోవర్ధనాఖ్యంబుగన్ - 6

అంతన్ పశ్చిమవార్థి పుణ్యతటినిన్ ఆద్వారకాఖ్యన్ పురిన్
అంతుంజిక్కని యంత్యవేదమగు నా యాథర్వమున్ నిల్పుచున్
అంతేవాసుల నగ్రగణ్యుడనగా నాపద్మపాదాఖ్యులన్
సంతుల్మెచ్చగ నేతగన్ నిలుపుచున్ సంధించెఁ బీఠంబొగిన్ - 7

స్థాపించెన్ బదరీవనాంతరమునన్ సామంబు ముఖ్యంబుగా
నోపీఠంబును తోటకాఖ్యు నచటన్నుంచెన్ సమీక్షార్థమై
చూపెన్ దానికి నామ మద్భుతముగన్ జ్యోతిర్మఠంబంచునున్
రేపుల్మాపులు భక్త కోటులవురా! రెండింతలై వచ్చిపోన్ - 8

ధీమంతుండు సురేశ్వరుండు మిథిలా దేశీయుడర్పించెఁ బో
శ్రీమంతంమగు దక్షిణాది మఠమున్ శ్రీ పద్మపాదుండునా
శ్రీమంతుండగు దాక్షిణాత్యుడవురా సేవించెనా ద్వారకన్
క్షేమంబైచను తీరుతెన్నులివియా చెప్పంగనీ భూమికిన్ - 9

ఆ పూరిన్ పెనుపొందినట్టిడగునా హస్తామలాఖ్యుండునున్
ఆపూతంబగు బద్రిలో నిలిచినన్నా తోటకా ఖ్యుండునున్
ఏ పుణ్యంబగుచోటులన్ వెలసిరో యిచ్చోట్లఁ జేరంజనెన్
ఆ పూర్వర్షభు శంకరార్యుదగు నా యాలోచనన్ మ్రొక్కెదన్ - 10

ఎన్నో పీఠము లేర్పడెన్నిచటను న్నెంచంగ భిన్నాకృతిన్
అన్నింటన్ వెలుగొందు ముఖ్యమగుచున్నా శృంగగిర్పీఠమే
అన్నన్నాయది శంకరార్యులకుఁ దా నావాసకేంద్రంబనన్
సన్నంబొందుచు నెల్లపీఠములకున్ సంధాన కేంద్రంబయెన్ - 11

ఎల్లన్ బీఠములందున న్నతడుతా నేర్పర్చెఁ బూజావిధిన్
తల్లిన్ శారదనున్ దయామయుడునా తండ్రిన్ ప్రభున్ షోడశిన్
అల్లన్ మౌళిని దాల్చువాడునగునా యంబాపతిన్ ఈశ్వరున్
ఉల్లంబారగ నర్చసేయు విధమున్ ఒప్పారగా జేసెడున్ - 12

ఈదేశంబన బద్మమే యగునులే హిందూ సమాజంబె యౌ
తాదేహంబు ధరించినట్టిడగుడున్ తద్బ్రహ్మదేవుండుపో
ఆదేవాత్ముని నాల్గు మోములవురా యానాల్గు పీఠంబులున్
అందున్ మ్రోగెడునాల్గు వేదములహో! యాదర్శ మీ జాతికిన్ - 13

ఈ పీఠంబుల యందు సంస్కృతమెతా నేలున్ ప్రధానంబుగాన్
ఆపిమ్మంటనె దేశభాషల కగున్నాలంబనం బచ్చుటన్
ఏ పాటన్ తిలకించినప్పటికినిన్ ఈజాతి యేకాత్మతే
ఏపారన్ వలెనన్న శాంకరమతంబే యీ సంస్కృతీరక్షయౌ! - 14

అదిత్యుండును నంబికాసతియునున్ ఆ విష్ణుదేవుండునున్
ఆ దివ్యుండు గణాధినాథుడు మహన్యాసుండు మాహేశుడున్
ఆదిన్గాగల పంచదేవతలకున్ ఆ షణ్ముఖుం జేర్చియున్
పాదున్ గొల్పడె శంకరుండు శివపూర్వంబైన పంచాయతిన్ - 15

ఎన్నెన్నో మతముల్ మతానుగతులున్ ఇందందు దేశంబునం
దున్నంజూచిన శంకరార్యుడవురా యొక్కింత యోచించుచున్
అన్నింటన్గల సామ్యభేదముల (దా నగ్గించి తగ్గించుచున్
అన్నింటిన్నొదిగించి నిల్పె సరిగన్నాంతున్ మతారాధనల్ - 16

తానందెన్ మఱి షణ్మతార్చన మహాతాత్పర్య సంస్థాపనా-
నూనాచార్యుడు శంకరార్యుడనెడున్ నూత్నాంక నామాంకమున్
ఆనందామృత వార్ధి (దేలిరిజనుల్ ఆధ్యాత్మిక క్షేత్రమం
దానీతైక్యము (జూచి దేశమున (దానందెన్ జగద్గుర్వుతన్ - 17

అంతేగాదతడానతిచ్చినదియౌ యా సాహితిన్ గూర్చియున్
ఎంతేనిన్ మఱి చెప్పగావలసినం తీయుర్విపై నుండగాన్
ఇంతేనిన్ వివరింపకుండగనుతా నెవ్వాడు నూర్కుండుపో
నుంతేనిన్ సెలవిచ్చిరో యిదిగొనే సూచింతుదిఙ్మాత్రమున్ - 18

స్తోత్ర గ్రంథము లెన్నియోనతడు తాఁశోభిల్లగా (జెప్పడే!
తత్రస్థంబు కవిత్వ సంపదను, తత్రాపీచ తత్త్వంబునున్
చిత్రింపన్ దరమే యిలా తలమునన్, చిన్నంబుగానైననున్
ధాత్రిన్ శంకర సంయమీంద్రుడనగా (దాకావ్యనిర్మాతయున్! - 19

అర్పించెన్ శివశక్తి యుగ్మగతముల్ ఆనంద సౌందర్యముల్
వర్పస్సుల్ లహరుల్ లహర్లనగనున్ వారంగ భవ్యంబుగన్
చర్చించెన్ బహుధా వివేకరుచులన్ చల్లంగ చూడామణుల్
ఆర్చెన్ జ్ఞాన పిపాసులన్నహహతా నా యేకమౌ శ్లోకితోన్! - 20

శ్రీ లక్ష్మి నరసింహ పంచకమునున్ శ్రీ మన్మనీషాస్తుతిన్
వేలాతీత యశంబుగొన్న భజగోవిందంబు సుశ్లోకముల్
శ్రీలన్ పొంగగఁ జేయునట్టిదగు నా శ్రీ మాధవస్తోత్రమున్
లీలన్ లెక్కకుమించినట్టుగను నోలిం జెప్పడేయాతడున్! - 21

ఎన్నో యష్టకముల్ రచించె భళిరా! యెన్నంగనందుండియున్
అన్నీయన్నియె నర్మదాష్టకమునున్ ఆయన్న పూర్ణాష్టకం
బన్నన్నా యమునా, ప్రయాగ మఱియున్నా కృష్ణ గంగాష్టకా
లన్నన్ గొన్నిటిఁ జెప్పి చాలునికపై నంచున్నివేదించెదన్ - 22

ఓ వేదాంతి మహాకవీశ్వరుడను, న్నూహించె యాశ్చర్యమౌ
ఆ వేదాంతపు దుందుభి ధ్వనులునున్ ఆకావ్యసార ధ్వనుల్
ఆ విజ్ఞాన మహావిశేషములునున్, ఆలోకవృత్తంబులున్
ఆ విశ్వాద్భుత బుద్ధియోగమును నాహాయేమి వర్ణింపనౌ! - 23

చెప్పెన్ గీత జగద్గురుండయిన యా శ్రీకృష్ణదేవుండహో!
ఒప్పన్ వ్రాసెను పూర్ణిమా గురుడహో యుద్గ్రంథ రూపంబునన్
చెప్పెన్ భాష్య మహో! జగద్గురుడు తాశ్రీశంకరాచార్యుడున్
తప్పన్ రాదిక ముప్వురన్ బిలువనా గీతాయోగులంచీ భువిన్ - 24

ఈ యోగిత్రయ జన్మమాయెనిచటన్, ఈ భూమి భాగ్యంబునన్
ఆయిర్వుర్ జనియించిరిచ్చటను నా నారాయణాంశంబునన్
శ్రీ యాచార్యుడు జన్మమందెనిచటన్ శ్రీ శంకరాంశంబునన్
ఈ యోగంబును గూర్చి యేమి చెబుదున్ ఎంతంచునున్ జెప్పెదన్! - 25

చతుర్థాశ్వాసము

5

అద్వైత వేదాంత దీపాంకురములు

బ్రహ్మంబు సత్యంబు పరగ జగన్మిథ్య
　　జీవుడే బ్రహ్మంబు చెప్పనహహ!
అల జగద్గురు శంకరాచార్యు నద్వైత
　　వేదాంత సారాంశ బిందువిద్ది
ద్వైతంబుకాని దద్వైతంబటంచును
　　నర్థంబు (జెప్పుదు రవని బుధులు
బ్రహ్మయే జీవుండు పరుడు గాడౌరౌర
　　అగుదు రొక్కటియనునర్థమిద్ది
అరయ నద్వైత వేదాంతమవనియందు
కేవలాద్వైత నామ సంకేతితముగ(
బిల్వ బడుచుండుస్పష్టార్థవిధమునందు
శాంకరంబైన వేదాంత సంజ్ఞితముగ- - 1

సమ్యగ్విచారింప సచ్చిదానందుడౌ
　　బ్రహ్మంబుతో నైక్యపడగవలయు
తెలియబడెడువాడు తెలిసికొనెడివారు
　　లేనట్టి యొకవిధ లీలయద్ది
అదియ యద్వైతంబు యసలగునర్థాన
　　దానినే కేవలాద్వైతమంద్రు
సరిపడున్ ద్వైతంబు సాధకదశయందు
　　శిఖర మెక్కవలయు సిద్ధియందు
కనగ సుఖదుఃఖ భావముల్ కలుగనట్టి
కాలమాన పరిస్థితుల్ గడచినట్టి
జ్ఞానయోగంబు చేతను గాంచదగిన
తత్త్వమిదియంచు (జక్కగా (దలపవలయు - 2

ఈ ప్రపంచకమెల్ల నెల్లవేళలయందు
　　మనియుండుననిపించు మనకు (జూడ
నిజమువిచారింప నిజముకాదీయూహ
　　క్షణభంగురింబిట్టె కరగిపోవు

మాయాప్రభావంబు మనుజసంతతినెల్ల
మోహంబునందున ముంచివేయు
మాయతొలగినయట్టి మరునిముసంబున!
ఎఱక బడునుసూవె! యిట్టి నిజము
రజ్జువునుచూసి పాముగా భ్రాంతిబడుచు
భ్రాంతితొలగిన పిమ్మట రజ్జువనుచు
తెలిసికొన్నట్టి చందానఁదెలియవలయు
సర్వమిదియంచు ఁ జెప్పెను శంకరుండు - 3

రజ్జుసర్పభ్రాంతి రమణీయమైనట్టి
రోచిష్ణువైనట్టి రూపకంబు
రూపకంబేకాదు రోచిష్ణువైనట్టి
భ్రాంతిమదంచును పలుకవలయు
త్రాడునందుననహో! త్రాచునారోపింప
రూపకంబయ్యెపో రుచిరముగను
భయకరంబైనట్టి భ్రాంతినిఁ గొల్పగ
భ్రాంతిమదంచును ఁ బరగెనదియు
ఇట్లు లోకోత్తరంబౌచు నెసగునట్టి
మహదలంకార వైభవ మాధ్యమమున
తనదు వేదాంతసారము ఁ దనర ఁజేయు
శంకరాచార్య పదములుశరణుమనకు - 4

బ్రహ్మంబుసత్యంబు పరగజగన్మిథ్య
యనెడు సిద్ధాంతపునర్థమిదియె
బ్రహ్మపదార్థంబువలె జూడజగమిద్ది
నిత్యమైసత్యమై నెగడబోదు
అంతమాత్రముచే నసలులేదనిగాదు
జగతిన్ వ్యవహారసత్యమొదవు
వ్యవహారసత్యంబు వరలునాల్గువిధాల
అద్వైతవాదుల యభిమతమున
స్వాప్నికంబునుమఱి ప్రాతిభాసికంబు
వ్యావహారికమును పారమార్థికంబు
వనరునొకటిని మించుచునొకటిగాగ
చివరిసత్యంబె చెప్పగ ఁ జిపరిమెట్టు - 5

అద్వైతమతమున నా బ్రహ్మమొక్కటే
కూటస్థవస్తువై కొమరుమిగులు
అదియె యధిష్ఠానమనబడుచుండును
నిత్యమైసత్యమై నెగడుచుండు
పరమాత్మనాబడు బ్రహ్మమొక్కటెసుమీ
ఒక్కడై పలుపేర్ల నొప్పుచుండు
తత్సన్నిధానంపు తత్ప్రభావంబున
సకలమౌ యీసృష్టి జరుగుచుండు
భూతపంచక యంత్రంబు పుష్కలముగ
నున్నగూడను నీసృష్టియొదవబోదు
బ్రహ్మసాన్నిధ్యమున్ననే సృష్టిజరుగు
కాకయున్నను గాదంచు (గనగవలయు - 6

జీవసంఘముయొక్క చేసిన కర్మల
బీజసంతతులవ్వి పేరుకొనుచు
పరమాత్మశక్తిలో పరమగూఢంబుగా
లీనమైయుండెడి లీలయద్ది
పరిపక్వదశయందు (బరమాత్మకృతమైన
ప్రేరకేక్షణముచే (బ్రకృతినుండి
ఆవరణంబును నటులెవిక్షేపంబు
లనుశక్తులవిపుట్టి యద్భుతముగ
సృష్టికార్యంబునకును దామకృష్టమైన
రంగభూమినిరచియించు రమ్యసరళి
అదియెసూవె మాయావాదమంద్రుజగతి
శంకరాద్వైత తత్త్వంబుసారమనగ - 7

ధరణి మాయావాద తత్త్వంబునేబుధుల్
పలుకుచుంద్రు వివర్తవాదమనుచు
కూటస్థవస్తువు కొద్దిగానైనను
మార్పు చెందకయుండు మరియుచెడదు
కానివేరుగనద్ది కానుపించునుసూవె
త్రాడదిపాముగా (దనరినట్లు
తాడుతాడేగాని తాచుకాదుగదోయి
వరలునిద్ది వివర్తవాదమనగ

కనగనీవివర్తపు కార్యకారణముల
కర్తబ్రహ్మమెయౌను కచ్చితముగ
ఇట్లు మాయామహావాద మిత్థగతిని
కేవలాద్వైతమతమున కీలకంబు! - 8

మాయ నా బడియెడుమాట నూత్నముగాదు
శ్రీశంకరుండె తాఁ చెప్పలేదు
వెనుకటికెప్పుడో వేదవాఙ్మయమందు
వాడబడినయట్టివాక్కు సూవె
కాని దానిని గూర్చి కమనీయ ఫణితిని
వ్యాఖ్యానమిచ్చిన వాడతండె
"మాయ" నా ప్రకృతియె"మాయి" మహేశుండు
అనుచువేదమునందు నర్థమొదవు
కానియద్వైత మతమున కనగవచ్చు
అద్ది సద సద్విలక్షణమైన యట్టి,
అది, యనిర్వచనీయమునైనయట్టి
ముక్తినొసగు పరబ్రహ్మశక్తియనగ - 9

బ్రహ్మానుభవసిద్ధి ప్రాప్తమైనంతట
'మాయ'తా తృటిలోన మాయమగుట
'సత్' శబ్దమయ్యది సరిపోదుమాయకు
'సత్' త్రికాలాబాధ్య సత్యమగుట
సదరు 'అసత్' అను శబ్దంబుగూడను
సరిపోదుమాయకు శాస్త్ర విధిని
అసలు 'నసత్తు'కు నాప్రతీతియెలేదు
అపని 'మాయ' ప్రతీతమగుచునుండు
అట్లు రెండువిధంబుల నలవికాదు
అదియ 'నిర్వచనంబున'కగుటవలన
మరియు' యనిర్వచనీయముమాయయనుచు
తలపవలయును నద్వైత తత్త్వమందు - 10

అద్వైత మతమున నజ్ఞానమన్నను
మాయయటన్నను మరి యవిద్య
సరిసమానార్థక సంజ్ఞాపదంబులై
ప్రకరణార్థంబున పరలుచుండు

అవ్యక్తమనియెడు నపరశబ్దముగూడ
జోడింపవలయును నూవెయిచట
పరగ న విద్య తా బ్రహ్మంబుయొక్కయ
బీజశక్తియటంచు పిలువబడును
జ్ఞానముదయించి నట్టిడుకాలమందు
ఆ'యవిద్య' తొలంగును నద్భుతముగ
ఆ పరబ్రహ్మశక్తియే యఖిలజగతి
జననకారణమగునుజూ! చతురగతిని - 11

శంకరాచార్యుండు సౌందర్యలహరిలో
శక్తిప్రశంసను సలుపునపుడు
అల"గిరాందేవియన్" ఆశ్లోకమందున
"మాయ"గా వర్ణించె మధురగతిని
"దురధిమముగ" తా తోచుచుండునదియు
నిరత "నిస్సీమగా" నెగడునదియు
నయిన మహిమ తోడనలరారు చున్నట్టి
యామె "మహామాయ" యనగబరగు
విశ్వమంతను భ్రమపెట్టు వివిధ గతుల
వరలు నట్టి పరబ్రహ్మపట్టమహిషి
అనుచువర్ణించె మిక్కిలి యద్భుతముగ
ఆపరబ్రహ్మ సేయుజూ! నఖిల సృష్టి! - 12

అద్వైత వేదాంతమారసిచూడగ
బ్రహ్మమొక్కటెసుమీ సృష్టికర్త
సకలచరాచర సహితమౌ జగమిది
ప్రభవిల్లి వర్తిల్లు వానివలన
'ఎవ్వానివలనను ఈ భూతజాలంబు
ప్రభవించుచుండును' వంటి శ్రుతుల
వాక్యముల్ వారికి పరమప్రమాణమై
వెలుగొందుచుండును విమలగతిని
'సర్వముబ్రహ్మమేలేదు సరిమరియిట'
'బ్రహ్మసత్యము జగమిది పరమమిథ్య'
'జీవుడే బ్రహ్మయౌ, వంటి జీవమిచ్చు
తన్మహావాక్య సంపద తగిన బలము! - 13

నిత్యంబు శుద్ధంబు సత్యంబు బుద్ధంబు
ముక్తస్వభావాది యుక్తమగుచు
స్వప్రకాశముతోడ వరలుచిద్రూపమౌ
బ్రహ్మంబు యొక్క ప్రభావమహహా!
మహిత మాయోపాధి మంత్రితంబగుశక్తి
చేత, కుంఠితమగు చిత్రముగను
అదియు నాకాశాది యాప్రపంచమునకు
జనకమై యొప్పును చతురగతిని
ధరఁ గులాల దండ తాత్పర్యమునువోలె
కానబడు 'నిమిత్త కారణముగఁ
బరగుచుండుమతి' యుపాదాన కారణ
మునను నేకదేశమునను తాను! - 14

బ్రహ్మంబు రెండు రూపంబులన్ విలసిల్లు
ననుచుంద్రువేదాంతులవనియందు
నామరూపవికార నానావిధోపాధి
మాన్యమౌనొక్కటి 'మాయ'వలన
నామరూపవికార నానావిధోపాధి
వర్జితంబౌచును వరలునొకటి
'సుగుణ' నామంబున సంబుద్ధితొలికిని
'నిర్గుణ' నామంబునెగడుమలికి
'అపర' మంచుతొలిది యనబడుచుండును
'పర'మటంచు మలిదిపలుకబడును
తొలిదిమాయకప్పి తోచుననట్టుగ
మలిదిముక్తమగుచు మాయనుండి - 15

సృష్టికార్యంబున బ్రహ్మకున్నెవిధి
కారణద్వయశక్తి కలుగుననగ!
సొలెపురుగుజూడ స్వప్రధానతచేత
ఒకట 'నిమిత్తమై' యొప్పుచుండి

స్వోపాధిగతమైన ప్రాధాన్యమునచేత
తగ 'నుపాదానమై' తనరుచుండి
తంతుకార్యంబును తనుతీర్చునట్లుగ
బ్రహ్మంబు సృష్టించు (బరగజగము
ఈ ప్రపంచమునకు నీశ్వరుండీ గతి
ఆత్మచేతనమున నగు'నిమిత్త'(ము)
మాయవిద్యవలన నగు'నుపాదానంబు'
అనగ (జెప్పనొప్పునదద్భుతముగ - 16

చైతన్యమునువీడి జగముండ(జాలదు
చైతన్య సత్తచే జన్యమగుట
కారణసత్తతా కార్యంబునందుండు
కాకపోయిన కాదు కార్యసిద్ధి
కారణ రూపమై కాన్పించు మృత్‌వీడి
కార్యరూపంబైన ఘటము లేదు
భిన్నత జగమున వెలసియుండునుగాక
ఆత్మతా'నేకమేవాద్వయంబు'
వర్తమాన భూత భావినామంబుల
ఖండితంబైననుకాలమొకటె!
అట్టి రీతినాత్మ యద్భుతాఖండము
నిత్య శుద్ధ, బుద్ధ, సత్యమహహ! - 17

అట్టిదా యాత్మకు నలలక్షణద్వయం
బొప్పుచుండునుసూవె యుర్వియందు
తొలిది 'స్వరూపంబు' మలిది'తటస్థంబు'
వాని 'నిర్వచనంబు' వరలునిట్లు
సత్యస్వరూపమై సర్వదా సర్వథా
ఇతర వ్యావర్తకం బిటను తొలిది
క్వాచిత్కముగనట్టి ఘనగుణంబునుగల్గి
ఇతర వావర్తకంబిటను మలిది
శుద్ధమైన యాత్మసూ! స్వరూపంబది
సృష్టి దానివలన (గృతముకాదు
మాయ (గప్పునాత్మమటి తటస్థంబది
జగతి సృష్టి దాన జరుగుసూవె - 18

అద్వైతమతమున నాపరబ్రహ్మంబు
'ఏకమనంతం బదెట్లుగాని
చను'సజాతీయ' 'విజాతీయ' 'స్వగత'భే
దరహితమగుచును (దనరుచుండు
సర్వభేదరహిత సర్వాత్మయగునద్ది
'చిన్మయ'రూపం'బచిత్తుగాదు'
అద్వైతమతమున నా'యచిత్' ప్రకృతియు
బ్రహ్మస్వరూపాన భాగమవదు
వారిమతమునందు బ్రహ్మంబుకేవల
'చిత్' స్వరూపమెయగు (జెప్పగాను
కనుక నామతమున (గలదుజూ!బ్రహ్మకు
స్వగతభేదరహిత ప్రకృతియహహ! 19

నిర్విశేషంబుగా నెగడు శుద్ధబ్రహ్మ
సహమాయ సవిశేష సంజ్ఞితమయి
ఈశ్వరుండను పేర నీడితంబగుచుండి
సృష్టికిన్తానుగా స్రష్టయగును
ఈశ్వరుకీ సృష్టి ఇహలీలయగుగాని
లేదువానికి లబ్ధిలేశమేని
నిశ్చేతనంబగు నిఖిలజగత్తుకు
చేతన బ్రహ్మెట్లు చెల్లుననగ
అలనచేతనమగు నావుపేడనుండి
ప్రభవమందు వృశ్చికాదులట్లు
'మాయ('గప్పికొన్న 'మాయి' వలననుండి
జన్మమందుగాదె జడము!నట్లు! 20

కల 'దవచ్ఛిన్నమన్' కడురమ్యవాదంబ
వచ్ఛిన్నమనగ తద్భావమగుట
జీవేశ్వరుల మధ్య (జెప్పభేదములేదు
వెలయు బింబప్రతిబింబతచట
ఆకాశమందలి యాసూర్యబింబంబు
ప్రతిబింబమగును తాపయమునందు

బింబద్వయముమధ్య భేదంబులేనట్లు
జీవేశ్వరుల తేడ చెప్పలేము
వపువునందు కర్మఫలబంధితాత్మకు
జీవుడనెడుపేరు చెల్లుచుండు
బ్రహ్మతా'నుపాధి' పరక సంపర్కాన
పొందుజీవభావ సుందరతను - 21

జీవేశ్వరులమధ్య (జెప్పభేదములేదు
అజ్ఞత వలన నున్నట్లుతోచు
అంబుధినుండియు నలలువచ్చునుగాక
వేఱు రెండనిచెప్ప వీలుపడదు
అలలులేక సముద్రమగపడవచ్చును
అల సముద్రములేక నలలులేవు
ఉదధిఫేనములోన నున్నది సంద్రమే
పరమాత్మజీవాత్మ బంధమదియ
కంథినలలుపుట్ట (గారణమేమన
సృష్టిరూపముంట బ్రహ్మప్రకృతి
అతనిసన్నిధానమందలి మహిమచే
సృష్టిజరుగుచుండు హృష్టముగను - 22

'అధ్యాస' వశమున నాత్మకున్‌గల్గును
కర్తృత్వ భోక్తృత్వ కాంక్షలహహ!
'అధ్యాస' మనగను నదికానిదానిలో
అదియున్న విధమున నచ్చువడుట
స్ఫటికమం 'దరుణిమ' ప్రతిఫలించుటచేత
'స్ఫటికమరుణ' మంచు పలుకబడును
అద్దానివలననే యాత్మకున్ గల్గును
సదరు మిథ్యాజ్ఞాన సంభ్రమంబు
అగునుసూవె! యిద్దియారోపరూపము
అట్లు పిలువబడును నందువలన
నంతెగాదది అది ఆరోపమవియెడు
పేరుతోడ (గూడ(బిలువబడును - 23

'ప్రజ్ఞానము బ్రహ్మ' ఋగ్వేదవాక్కిది
ఇంద్రియజ్ఞానంబు నిచ్చుశక్తి
'అహము బ్రహ్మాస్మి'యౌ యజుసూక్తమియ్యది
ఆత్మవిత్ మేననందలరుసాక్షి
'తత్వమసి' యగునుతా 'సామనిగమోక్తి'
జీవేశ్వరైక్యమున్ చెప్పునిద్ధి
'అయమాత్మ' తా'బ్రహ్మ' యగునధర్వణసూక్తి
'ప్రత్యగాత్మ'కునిచ్చు బ్రహ్మతనము
అగును నివియజా! మహావాక్యములనంగ
ఇందుగల్గుసార మెఱిగికొనుచు
'బ్రహ్మవిత్' అగువాడు బ్రహ్మమేయగునంద్రు
చెందవలయుతాము చిన్మయతను - 24

అద్వైత మధ్యంబు నంతిమఫలమిది
సాక్షాత్తుమోక్ష సంసాధనంబె
మోక్ష విధంబులు మోక్షపథంబులు
ఉండవచ్చునుగాక యోలినెన్నొ!
భూమిపై జననంబు పునరావృతముగాని
ముక్తిసాధించుటే మూలమంద్రు
సాలోక్యసారూప్య సామీప్య సాయుజ్య
ములయందు చివరిది ముఖ్యమగుట
జ్ఞానమార్గమద్ధి కాకనేమున్నది?
దానినాశ్రయించి తనువువీడి
చెందవలెను నూవె జీవేశ్వరైక్యము
అదియెచరమఫలము అహహ నిజము! - 25

పంచమాశ్వాసము

6

సాధన చతుష్టయ సమాహారము

జ్ఞానంటే ఘన యోగము
ఆనందాకారుడైన యాతనిఁజేరన్
దానింబొందుట కొఱకై
పూనంగావలెను నాల్గుపోలెడు పథముల్ - 1

వరుస వివేక[illegible] మొదటిది
వరలును [illegible]పనంగ వైరాగ్యంబున్
వరగును [illegible] షట్కము
మరి మోక్షము మూడు నాల్గు మార్గములనగన్ - 2

కన యనుబంధ చతుష్టయ
మనబడునది ముఖ్యమౌను నద్వైతమునన్
ఘనమగు ప్రయోజనంబును
చను, మతి విషయాధికారి సంబంధములున్ - 3

యాధార్థ్య జ్ఞానమునకు
ప్రాశస్త్యము నిచ్చునట్టి ప్రాజ్ఞత తోడన్
సాధన చతుష్టయంబున
నాధిక్యము గొన్నవాడె యధికారియగున్ - 4

విషయము బ్రహ్మంబచ్చుట
ధిషణతో యద్దానిఁజేరు తీరును గూర్చిన్
కషముగ చర్చలు జరుపుట
మృషవిడి జీవేశ్వరైక్య ఋతమరయుటయున్ - 5

జీవేశ్వరైకమత్యపు
భావప్రతిపాదకంపు ప్రకరణ కృతికిన్
పావన బోధక బోధ్యపు
భావము సంబంధమగును ఫలితాంశమునన్ - 6

ఆపల ప్రయోజనం బది
కేవల మోక్షం బె యగుసు కీలకమిచటన్
జీవుడు బ్రహ్మము నొకటగు
ఆవరణము వీడి ముక్తినందునులీలన్ - 7

దేవుడు మాయాముక్తుడు
జీవునక జ్ఞానముక్తి చేకురులీలన్
ఈవిధి నిర్వేరుముక్తులె
జీవుండిటులైక్యమందు చిద్రూపునితోన్ - 8

అతడే నిత్యము సత్యము
ఇతరములవి కావటంచు నిదమిత్థముగన్
సతతము తెలివిడియగుటయె
మతమందు "వివేక"మంద్రు మతిమంతు లిలన్ - 9

ఇహలోకపు భోగంబులు
మహిళాస్రక్చందనాత్త మధుర సుఖంబుల్
అహహ! యనిత్యము లగుటను
మహితులు వైరాగ్య వశత మానగవలయున్ - 10

పరలోకపు సౌఖ్యంబులు
పరగెడు నమృతాది వస్తుపరక సుఖంబుల్
అరయననిత్యము లగుటను
సరగున వైరాగ్య వశత చాలింప వలెన్ - 11

శమ దమములును పరతియును
అమితపు శ్రద్ధయు తితిక్ష యటులె సమాధా
నము, మోక్షేచ్ఛయు ననునవి
అమరునుజూ! మరి శమాది యంశము లనగన్ - 12

శ్రవణ మనన నిధిధ్యాసన
ప్రవిమల విషయంబులకును వ్యతిరిక్తములౌ
అవగుణముల రానీయక
తవిలి మనంబును నిలుపుటె ధరిణిన్ "శమమౌ" - 13

పదపడి విషయంబులకై
అదుపును కోల్పోయి పోవునట్టిడు వానిన్
అదనున జ్ఞానేంద్రియముల
నదనున కర్మేంద్రియంబు లదుముటె "దమమౌ" - 14

భవసుఖముల సన్యాసము
అవధారిత శాస్త్ర విహితమగు కర్మలయున్
అవలీల పరిత్యాగము
అవనిని "ఉపరతి" యటంచు నందురు వినగన్ - 15

శీతోష్ణంబుల వాతల
జాతములౌ కష్టసుఖప్పు జాలము లెల్లన్
ఖాతరు చేయక నుండెడు
శాతంబగు సహన శక్తి సమత "తితిక్షా" - 16

గురుదేవులు బోధించిన
వరమౌ వేదాంత వాక్యవ్రాతమునందున్
పరమంబగు విశ్వాసము
పరగునుపో, శ్రద్ధ యనెడు వర నామమునన్ - 17

శ్రవణమునకు యోగ్యములగు
సువిమల విషయంబులందె సొక్కెడు రీతిన్
తవిలిమనంబును నిల్పెడు
సువిధంబె సమాధి యనెడు సూత్రం బిచటన్ - 18

చరమంబగు సాధనమున
వరలునుజా! మరి "ముముక్ష" పరమంబౌచున్
నరుడీషణముల విడుచును
తరతమ తహతహలతోడ దానిని పొందున్ - 19

సాధన చతుష్టయంబున
బాధల పోగొట్టుకొంచు పరిణతుడౌచున్
సాధింపవలయు ముక్తిని
ఈ ధర పైనుండి గాని యెడమై గానిన్ - 20

జీవన్ముక్తిని బొందగ
తావక సమయంబునందు తత్తత్ క్షణముల్
సేవింపుము శివునంచును
తావాకొనె శంకరుండు తన శివలహరిన్ - 21

దేహమె యాత్మ యటంచును
సాహసముగ పల్కుచుంద్రు చార్వాకాదుల్
ఊహాపోహలు చెల్లవు
దేహము నశియించు నాత్మ తెగదే విధినిన్ - 22

ప్రతిబంధత్రయ మనునది
మతులను సందేహ పరిచి మభ్యము పెట్టున్
వితతపు గురూపదేశము
ఋతమగు జ్ఞానంబు దాని హృత మొనరించున్ - 23

శంకర కృత భాష్యంబులు
శంకలు పోగొట్టునట్టి సద్గ్రంథంబుల్
ఇంకను నాతడు వ్రాసిన
అంకెలకును మించినట్టి యవి పూజ్యంబుల్ - 24

కతిపయమగు విషయంబుల
నతి సంగ్రహమనెడు రీతి నందగఁ జేయన్
జతనము చేసితి నిచ్చట
మతిమంతులను గ్రహింప మనవిని జేతున్ - 25

షష్ఠాశ్వాసము

7

జగద్గురువుల తేజోంశ సంభవులు - జగన్నీరాజనము

★ వ్యాసమహర్షికి గలరు వరుసనల్వురు శిష్యులనగ
భాసమానులు జైమిని మఱిపైలవైశం పాయనులును
ఆ సమంతుండు తమతమ ఆగమ నిగమంబులందు
వాసిగాంచిన వార్తలపర పారాశరులనంశనవని - 1

పైలవైశం పాయనులటఁ బరగ ఋగ్రజువులందునను
ఒలిజైమిని సమంతులట, నురుసామమాథర్వములను
శాలురై, యాచార్యులగుచు, సాగరంబులనగనొప్పి
నేలపై వాటిని మిగులనెగడఁజేసి రనంగఁజెల్లు - 2

ఈమునీశ్వరుని శిష్యులకు నెంతయునెనయగువారు
శ్రీమదాచార్య శంకరుల శిష్యులనగపొల్లుగాదు!
ఆమతంబులకు నాల్గునకు నాచార్యులౌచునొప్పి
తాము స్వయముగ తరించి ధాత్రికి ధన్యత్వమిడిరి - 3

అలసురేశ్వరుడు మఱియును హస్తామల కుడనువాడు
భళితోట కాఖ్యుడు మరియు పద్మపాదుడనెడువాడు
కవితవేదాంత శాస్త్రార్థఘనులటంచనబడువారు
లలిత హృదయులు నాచార్యులకుకూర్చువారలనంగ - 4

ఆతని సమకాలికులును నాతతవిజ్ఞాన ఖనులు
నాతనికి శిష్యుల్లనబడు నానందగిరి చిద్విలాసు,
లాతని జీవితచరిత్ర నారూఢ మొనరించిరవని
నాతరువాతన్ లిఖించెనహహ! విద్యారణ్యమునియు - 5

ఆతడనగ నెవరు? విజయనగర రాజ్యనిర్మాత
ప్రాతపల్కులకు భాష్యంబుల్రాసినట్టి మహాతపస్వి
ఖ్యాతిగాంచిన శృంగేరి యాజుషీ పీఠాధిపతి స
నాతనహైందవ రక్షణా దక్ష బిరుదాంచితుండు - 6

★ మధ్యాక్కరలు

అలవశిష్టుకు శక్తి యతని కాపరాశరుడు వానికిని
అలవ్యాసుడతనికి శుకుడు నావర్సనాత్మజులైరి
అలశుకునకు గౌడపాదుడతనికి గోవిందపాదు
డలరనాతనికి శంకరులు నా వరుసన శిష్యులైరి - 7

పుత్రపౌత్ర పరంపరగను పునరపిగురు శిష్యసరణి
చిత్రమైన విధముగాను చెన్నుమీఱుచువచ్చినది ప
విత్రమయిన యార్ష ధర్మవిహిత మార్గమిదియ ఈధ
రిత్రిని పావనమైన రీతి ‹బరిఢవిల్ల‹ జేయు - 8

గీత పావనమైన కీర్తి గీలించిన గ్రంథమహహ!
దాత తాకృష్ణుడు దాని‹దాలిఖియించెవ్యాసుండు
త్రాతశంకరుడు భాష్యంబూవ్రాసియిచ్చెను జగతికిని
ఆతరువాతనె దానికంత యద్భుత కీర్తిగలిగె - 9

జ్ఞానేశ్వరుండును తిలకు కర్మయోగి వివేకుడటులె
మౌనియా యరవిందఘోషు మరిరామతీర్థయట్లె
దీనదయాళాది పరమదేశికులతని శిష్యులన
వానిమార్గాను యాయులన పరమార్థమైనట్టిమాట - 10

ఆర్షవాఙ్మయమునకొక యానుపూర్విగలదు సూవె!
శీర్షమనదగినది యగుసేత చరితమున్నన రామాయణంబు
పూర్వర్షభుడు వ్యాసుడదియ పునరావృతముజేసెను మఱి
హర్షమొప్పగను భారత మహాభాగవతము లందునను - 11

వ్యాసలిఖిత వచస్సులకు నాగీతకును శంకరుండు
వ్రాసెను మహాభాష్యమనగ వాని విష్ణుపురాణమునకు
నా సూత్రములకును వ్రాసెనాచార్య రామానుజుండు
ఖాసురంబగు శ్రీభాష్య భారతి నద్భుతముగను - 12

వాని భగవంతబు‹ బ్రాశిపదిక గనిడుకొంచుతాను
పూనిభాష్యంబును వ్రాసె పూజ్యుడౌమధ్వుండుతనర
మానితంబగునది ద్వైతమతమున కగు పూజ్యమవని
ప్రాణభూతమిటుల వ్యాసవాఙ్మయంబిలను - 13

వ్యాసశంకర వాఙ్మయంబువరలె నుద్యమమట్లునిచట
శాసితంబొసరించె ధర్మ సంస్కృతీ జీవనంబిచట
వాసికెక్కించె నాధ్యాత్మ వైభవం బవనీతలాన
భాసురంబయ్యె జగతిని పావన భారతీయాత్మ - 14

వ్యాస శంకరుల నడుమన వ్యవధానమున్నది చాల
వ్యాసురచనలను చదివి యతనిదర్శనమందెనతడు
వ్యాస శంకర విగ్రహములు వరలును శృంగేరియందు
వ్యాసుని యుపదేశమతడు అందుకొనుచునున్నభంగి - 15

కాలము కొంచెము మరిక కార్యమాకడుగొప్ప కనుక
కాలయాపన సేయకనిక కార్యపరిసమాప్తి కొఱకు
కాలడిబాలుడు కట్టె కాషాయముల్నేరుగాను
కాలదన్నుచు నాశ్రమముల కాలక్రమానుసరణిని - 16

శంకరార్యులకు దీటైన సన్న్యాసిఁగాంచమీభువిని
అంతకుముందటగాని యాపిమ్మటను గాని సూవె
ఇంతటి బుడుతడు మఱియు నింతటి తత్త్వ ప్రవక్త
ఎంతగా చెప్పినగాని యింతయుఁ దీరదితనిది! - 17

భక్తిమేధలను మఱియును వాగ్ధరీకార్య దక్షతల
వ్యక్తి భేదముననూహింపవచ్చువిడివిడిగ గాని
రక్తిగొన్నట్లు నొక్కనిలో రహియించుట యరిదిసూవె
శక్తిగా దూహింపఁ జేరె శంకరులందన్ని గూడి - 18

శంకరాచార్యునివంటి శతధా ద్వితీయునిష్క
లంకవేదాంతదీప్తినిడు లలితసాహిత్య మూర్తినెటు
వంకఁజూచినఁ గాని కనము పాశ్చాత్య భూములందంచు
శంకలేకుండగాఁ బల్కె స్వస నివేదిత చక్కగాను - 19

భారతదేశమందుగల వాఙ్మయమందలి యొండు
పేరు విన్నంతనెడంద ప్రేముడిన్ పొంగులువారు
కోరికపుట్టునునిట్టె కూర్మిమై వందనసేయ
వారెపో శంకరుడంచు పల్కెతా ననిబిసెంటమ్మ - 20

బుద్ధి సూక్ష్మత యుక్తి ప్రతిభ పూనిక తర్కంబు నేర్పు
పద్ధతుల్ పాటించి భళి! విపక్షుల త్రోసి రాజనియె
ఇద్దుడై సూత్రభాష్యంబు నేర్పర్చె ఘంటాపథముగ
శుద్ధ సత్త్వంతెలియఁ గాదు సులభమంచుపలికెనామె - 21

కవి మహనీయపండితుడు ఘనుడగు మేధావివక్త
పది విపక్షుల యెడ గొప్ప వ్యాఖ్యాత మఱి మహావాది
భువన కాలత్రయములను పుట్టబోడింకను మఱియు
అవినాశి హిందవీయమునకతడు మహారక్షకుండు - 22

ఆతడిచ్చిన యట్టియద్భు తాద్వైత వాయువుల్ పీల్చి
ఈతలంబున యందున మనమిట్లు జీవించుచున్నాము
ఆతని దివ్యమౌశక్తి యావాహనంబువలన-స
నాతనధర్మంబు నిలుచు నాబల్కె ధీరేంద్రపాలు! - 23

దీనదయాళుపాధ్యాయ దివ్యాత్మరూపుడే కాత్మ
మానవవాద ప్రవక్త; మానుగన ద్వైతమతమె
దానిపునాది రచించెతాను "శ్రీశంకరాచార్య"
దాని (జదువఁగల్గు తత్త్వ దర్శనమని చెప్పనేర్తు - 24

శంకరాచార్య జీవితము సకల జగన్మోహకంబు
సంకటమోచకంబగును సందియంబదిలేదు సుంత
అంకితంబయ్యెపో తాను నఖిల జనహితంబు కొఱకు
శంకరుండనగ సాక్షాత్తు శంకరుండె యగునుకాదె! - 25

సప్తమాశ్వాసము

8

సౌందర్య కంఠ స్వరాది మహా గుణములు

★ మనమహాత్ముల యందున మనమోహనాకారులై
చనినవారలు గలరు చూచాలమంది యిచటను
కనగవారలయందున ఘనులు మూవురు ముఖ్యులు
కనగ బుద్ధ శంకర వివేకానందు లౌదురిల - 1

శంకరాచార్యు రూపప్రసక్తి ముఖ్యంబిచట
వంకలేనట్టి సమమైన వపురేఖలుమియకాంతి
పొంకమైనట్టి రీతిలో పుడమిపైన నడచుచుండు
ఇంకనేటికి వర్ణింప "నిలకు తాశోభయంచు" - 2

కాళిదాసుడు వర్ణించె ఁ గమ్మగా శంకరుని
బాలతేజస్వివపుబద్ధ ప్రథమాశ్రమంబటంచు
చాల వర్ణింపవచ్చును శంకరాచార్యుగూర్చి
చాల తేజస్వివపుబద్ధ చతురాశ్రమంబటంచు - 3

ధరణి ధరకన్న పయముల ద్రావిన శిశువుగాన
పరమ రమణీయ దేహుడా పాల్ఘాటు పండితుండు
అరయ పండితుడేగాదు; అరిది కవియునుగూడ
కరము పరికింప ప్రౌఢహక్పాట వుండనగఁజెల్లు - 4

పరగఁ దరుమూలమందున భద్రుడై కూరుచుండి
ఇరుకెలంకులనిర్వురు నిర్వురు శిష్యులుండ
ఉరుతరంబగు వేదాంత మూదుచు నున్నయట్టి
కరము రమణీయ దృశ్యంబు కన్నుల చేవుచుండు - 5

పసిడికాంతులు చిందెడు గాత్రమందు
పసలు జిమ్మెడు కాషాయవస్త్ర మాచ్ఛాదనంబు
అసలు గుర్తులు కాబోలు ననగను నొప్పుచున్న
సిసలు దండకమండలసిరుల వర్ణింపనౌనె? - 6

పాల బుగ్గల బాలకు ఫాల భాగంబునందు
ఫాలనేత్రమనంగనుపావన తిలకమొప్పు
మేలి రుద్రాక్షమాలలు మెడలోని ఫణులు సూవె
కాలకంఠుని పోలుపో కాలడి బాలకుండు - 7

విజితరిపుషట్కు డుత్తీర్ణ విపులషట్చ్రక్రుడౌర!
సుజన పరివృతసభలోన సుష్టుపద్మాసనాన
అజిన సింహాసనంబున నపురూపుభంగిమాన
ప్రజకునుపదేశమిచ్చు నాప్రజ్ఞ నూహింపరాదొ! - 8

పరమ శివుని పెన్జడలోని పాయనుండిపడుగంగ
పరమ సన్యాసి నోటను ప్రవహించు జ్ఞాన గంగ
పరగ నీగతి వర్ణించి పల్కు సందర్భమందు
పరమ సుందర దృశ్యము ప్రత్యక్ష మౌనుగాదొ! - 9

మంచుచరియల కాంతిలో మసలు సందర్భమందు
మంచిదైనట్టి తనదు ధర్మ ప్రకాశంబు జూచి
మంచువోలెను తనను దామంచిగానుంచుకొంచు
అంచితుండైన దేవాత్ముడనగ నే పాటిమాట! - 10

అతని జీవననౌకకు నదురును బెదురులేదు
ప్రతి జనంబులు లేపు తుఫానులో నొరిగిపోదు
అతుల విజ్ఞత చుక్కాని యాత్మవిశ్వాసమేయ
గుతెరచాప ఆగకయె సాగునుమతి తిన్నగాను! - 11

పరగవేదాంత రసధుని పరతత్త్వ బోధనుండు
అరయ కావ్యార్థ రసపూర్ణతానంద దాయకుండు
దరియజీవన రసగత తత్త్వార్థచింతనుండు
ధరను పురుషార్థ సర్వార్థ ధారణ సంజ్ఞితుండు - 12

వాని సౌందర్యమును గూర్చి వర్ణింప దొరకొనిన
గాని, ఉపమలన్నియు నౌర కాన్పించు పాతవౌచు
పోని వెతకిన క్రొత్తవిపూబోండ్లకుండుగాక
పూనివెతికిన గానిండు పురుషుల కుండవేమొ! - 13

అదియు శంకరునంతటి యందగాని యెడలను
అదియునాధ్యాత్మికంబైన యందమగుట చేత
ఎదురులేని యట్టిదియగు నిద్ధతేజంబు చేత
కుదరకున్నది వర్ణన క్రొత్తల కొదువ వలన - 14

పురుషులకు గూడ మోహంబుపుట్టించు పురుషుడన్న
పరగ వాల్మీకి రాముని వర్ణించెనట్లుగాక
వరలు నాకార సదృశమౌ ప్రజ్ఞాదులందనున్న
అరయ కాళిదాసుడనియెనట్టుగ నొకమనీషి - 15

శంకరచార్యు కంఠంబు స్వరము లూహించినంత
అంకురించును నెన్నెన్నొ యాపాత నిస్స్వనాలు
సంకునూదినయట్టుగ సన్నాయి సాగినట్లు
కింకిణీనిక్వణములట్లు కిన్నెర మ్రోగినట్లు - 16

ప్రథమ వయసున వేదంపు పనసల పఠనచేత
కథిత శాస్త్రార్థ చర్చల కారణ వశచేత మా!
మథిత స్వర యంత్రపేటికమంచిగా తిరిగితిర్గి
సుధలు గురిసెను సంగీత సుస్వర భణితిచేత - 17

దేశమంతయు తిరుగుచు దేవతాస్తుతులనెన్నొ
ఆశుధారగఁ జెప్పెడునా సమయంబులనా
వేశపరతను సంగీత వివశుడైపాడినాడొ
లేశ మాత్రమునూహించి లీనమైపోకపోయె - 18

వెదురు రంధ్రము లందుండి వెలువడు గాలిసుళ్ళ
నదుల పూరములందున నడయాడు సుడులగుళ్ళ
చదలనెగిరెడు పక్షుల చారు నిస్స్వనములందు
కదలు సవ్వడి శంకరు గళమందునూహసేతు - 19

ఆ పలుకుల మధురిమలున్నా ప్రసాదగుణంబులు
ఆ పవిత్రతా చతురతలా చమత్కారములున్
చూపిన వితర్కశోభల చొప్పుల నీరీతిగ
నోపినంత వర్ణించితి నురుతర భక్తితోడన్ - 20

మూడు పదులపై రెండేండ్లు మొత్తమాతడు జీవించె
వీడె నిహలోకమంతట వెలుగులోకంబు జేరె
వీడు మనలను నోడింపవేంచేయుచుండె నంచు
కూడి దేవతలందరు గొల్లునకలతఃజెంద! - 21

అదియకేదారనాథము నంతికమున యందున
కదిసియున్నట్టి హిమగిరి కందరాగర్భమందు
నొదిగిపోయి సమాధిలోనూదియుకూరుచుండె
వదలిరాడాయె తిరిగి ప్రపంచమునకునతండు - 22

ధరణిధరకంధరాంతరమున యందు నుండి
తరచు వినబడునేటికిన్ ధ్వని యొకండంద్రు సూవె
అరయనయ్యాదిశంకరు యశమును మ్రోయునట్టి
పరమపావన మోంకార వాచకమనగ వచ్చు - 23

సత్యశివ సుందరంబైన శాశ్వత తత్త్వమొండు
నిత్యకళ్యాణకారమైనెగడు నీ సృష్టి యందు
స్తుత్యమై యొప్పునట్టిడు శోభన తత్త్వముకు
సత్యసమ్యక్ ప్రతీకపోశంకర దేశికుండు - 24

కాలడిన పుట్టి కైలాస కందరమున గిట్టిన
బాలకుండగు భారతీ ప్రతిబింబమనగ
శైలశంకరులీ భూమి సంస్కృతులకగుదురు సూవె!
నోలి మానదండములన నొప్పు నిశ్చయముగ - 25

అష్టమాశ్వాసము
సర్వము - సంపూర్ణము